# నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యమివ్వండి: వీసీ




మాట్లాడుతున్న వీసీ టీకేకే రెడ్డి, చిత్రంలో రెక్టార్ విజయ్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డీఈ కృష్ణమోహన్‌రావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నిర్వహణలో అటానమస్ కళాశాలల నిర్వాహకులు విద్యా నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వర్సిటీ పరిధిలోని అటానమస్ కళాశాలల ప్రిన్సిపల్స్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అటానమస్ కళాశాలల పరీక్షా ఫలితాలు, మెరిట్ మార్కులు తదితర డేటాను ఇటీవల వీసీ పరిశీలించిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పరీక్షల నిర్వహణ, ఫలితాలు, ఉత్తీర్ణత తదితరాలపై ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిందేనని సూచించారు. రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీఈ డాక్టర్ జి.కృష్ణమోహనరావు తదితరులు పాల్గొన్నారు.